NFTE - BSNL

(Regd. No.4906)

Andhra pradesh circle branch - Vijayawada -4

సర్కులర్ నెం.9/2022

NFTE - BSNL ఎ.పి. సర్కిల్ ఎన్నికల ప్రచార సభ తేది. 14-08-2022 ఆదివారం-విజయవాడ

ప్రధాన వక్త : **కామ్రేడ్ చందేశ్వర సింగ్,** జనరల్ సెక్రటరి

డియర్ కామ్రేడ్స్,

BSNL సంస్థలో నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు, 9వ దఫా గుర్తింపు యూనియన్ల కొరకు సభ్యత్వ వెరిఫికేషన్, 2022 అక్టోబరు 12వ తేదిగా కార్పోరేట్ ఆఫీసు ప్రకటించిన విషయం మీ అందరికి తెలిసినదే! దేశవ్యాప్తంగా ఉన్న 38 సర్కిల్స్‌నందు ఈ దఫా 32వేలు ఉద్యోగులు ఈ ఎన్నికలలో పాల్గొనబోతున్నారు. ప్రస్తుతం సంస్థలో రెండు యూనియన్ల గుర్తింపు విధానం సాగుతున్నది. తక్కువ మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నందున 50శాతం ఓట్లను సులభంగా పొంది, ఏక యూనియన్ గుర్తింపు సంఘంగా నిలవాలని **BSNL EU** ప్రయత్నాలుచేస్తూ గతంలో ఉద్యోగులకు కల్గించిన నష్టాలు, మరియు గత వాగ్ధానాలను నిలుపుకోకుండా ఉన్న వాటిని మరిపించే విధంగా అవాస్తవాలతో కూడిన హామీలతో ముఖ్యంగా యువ ఉద్యోగవర్గాన్ని ప్రలోభపెట్టే కార్యక్రమాన్ని కొనసాగిస్తుంది.

మరొకవైపున, ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగు సమస్యలతోపాటుగా **"వేతన సవరణ"** పరిష్కారం కొరకు సంస్థలోని అన్ని యూనియన్‌లు, అసోసియేషన్లు, **AUAB** బ్యానర్ క్రింద వరుస ఆందోళనా కార్యక్రమాలను చేస్తుంటే అందులో భాగస్వామ్యంకానటువంటి **BTEU** ఇపుడు ఈ ఎన్నికలలో లబ్ధిపొందటానికి **ATT** కేడరు ఉద్యోగులకు మరియు **BSNL** లో రిక్రూట్ అయినవార్ని గందరగోళ నినాదాలతో ప్రలోభాలకు గురిచేసి లబ్ధిపొందాలని ప్రయత్నాలు చేస్తుంది. ఈ పరిస్థితులలో ఉద్యోగులకు అన్ని అంశాలపై వాస్తవ పరిస్థితులను వివరించటంతోపాటుగా **NFTE** ని మొదటి ప్రాధాన్యతా యూనియన్‌గా ఎన్నుకోవాల్సిన అవసరంతోపాటుగా **NFTE** యూనియన్ ఉద్యోగులకు సంబంధించిన ఏ ఏ అంశాలపై నిబద్ధతకల్గి ఉన్నదో తెలియచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని **A.P** సర్కిల్ నుండి ప్రారంభిచటానికి, "కామ్రేడ్ చంద్రేశ్వర్‌సింగ్" జనరల్ సెక్రటరీ తేది 14-8-2022 ఆదివారం విజయవాడలో జరిగే ఎన్నికల ప్రచారసభకు వస్తున్నారు.

కావున జిల్లా కార్యదర్శులు, జిల్లా యూనియన్ కార్యవర్గ సభ్యులు, సర్కిల్ కార్యవర్గ సభ్యులు, కోఆర్డినేటర్లు క్రియాశీలక సభ్యులు మరియు యూనియన్‌కు సహకరిస్తున్న సీనియర్ కామ్రేడ్స్ అందరిని కలుపుకొని, కదిలించి, 14-8-2022న విజయవాడలో జరిగే **"ఎన్నికల ప్రచార ప్రారంభసభ"** కు వచ్చేవిధంగా చర్యలు, ఏర్పాట్లు

చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ఇప్పటి నుండే దూరప్రాంత కామ్రేడ్స్ రవాణాకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉన్నది. మీరు మీ మీ జిల్లాలనుండి సభ్యులను ఎన్నికల ప్రచార సభకు ఎంతమందిని సమీకరిస్తారో, దాన్నిబట్టి కార్యకర్తలు వెరిఫికేషన్‌లో చురుకైన పాత్రను పోషించగలరు.

భోజన అనంతరం సర్కిల్ కార్యవర్గ సమావేశం జరుగుతుంది. అందులో జిల్లాలలో ఎన్నికల ప్రచారం వివరాలు తదితరములు నిర్ణయించుకోవటం జరుగుతుంది. ప్రాథమికంగా వెరిఫికేషన్‌కు సంబంధించిన కొన్ని కరపత్రాలు సర్కిల్ యూనియన్ ఇవ్వటం జరుగుతుంది. కావున విజయవాడకు దగ్గరలో ఉన్న జిల్లాలు నుండి ఎక్కువ సంఖ్యలో సభ్యులను సమీకరించటం ద్వారా సభ్యులలో ఎన్నికల వాతావరణాన్ని ఉత్సాహాన్ని నింపాల్సి ఉందని గమనించాల్సిందిగా కోరుతున్నాము.

"నీవు పనిచేసే సంస్థకోసం నీ భవిష్యత్తుకోసం జరుపుతున్న పోరాటంలో
నీవు భాగస్వామికాకుంటే జరిగే నష్టానికి కారణంనీవే అవుతావు".

SELECT AND ELECT NFTE- BSNL ON DATE : 12-10-2022

విజయవాడ
తేది. 06-07-2022

అభినందనలతో

(కర్లపూడి అంజయ్య)
సర్కిల్ కార్యదర్శి
NFTE- BSNL-A.P. సర్కిల్